
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 208 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.22.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00


PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# డేటా సెంటర్ల దాహార్తి

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: కృత్రిమ మేధ...అదే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. ఇప్పుడు ఎవరి నోట విన్నా వినిపిస్తున్న పేరు. ఇప్పటికే అనేక ఐటీ కంపెనీలు ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నాయి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక సదస్సులు, సమావేశాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోనూ దీనిపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సహా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు పలు రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు.

పలు దేశాలకు చెందిన ఏఐ సంస్థల అధినేతలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థల మధ్య వేలకోట్ల రూపాయలు విలువైన ఒప్పందాలు జరిగాయి. ఇదంతా నాణేనికి ఓ వైపు.మరోవైపు ఏఐ చేస్తున్న పర్యావరణ విధ్వంసం ప్రపంచానికి ఆందోళన కలిగిస్తుంది. భారీగా ఏర్పాటు చేసే ఏఐ డేటా సర్వర్లు శీతల వాతావరణంలోనే పనిచేస్తాయి. వాటిని చల్లబర్చేందుకు బిలియన్ల కొద్దీ గ్యాలన్ల తాజా నీటిని వినియోగిస్తారు. దీనివల్ల మానవాళికి తాగునీటి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం పొంచి ఉందని ఐటీరంగ నిపుణులు చెప్తున్నారు. కరువు కాటకాలతో విలవిలల్లాడే ప్రాంతాల్లో ఏఐ సర్వర్లను ఏర్పాటు చేస్తే, అక్కడి ప్రజలకు మరిన్ని నీటి కష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.



చల్లదనం ఎందుకు?

డేటా సెంటర్లకు చల్లదనం అవస రాన్ని సాంకేతిక నిపుణులు చక్కగా విశ్లేషించారు. కంప్యూటర్లు తీవ్రమైన వేడిని ఉత్పత్తి చేస్తాయి. మీరు ఏఐని ఒక కవిత రాయమనో లేదా ఓ చిత్రాన్ని గీయమనో అడిగితే ఒకేసారి వేలాది ప్రాసెసర్లు పనిచేయాల్సి ఉ ంటుంది. ఫలితంగా తీవ్రమైన థర్మల్ ఎనర్జీ వెలువడుతుంది. ఆ వేడికి కోట్లాది రూపాయలు ఖరీదు చేసే యంత్రాలు కరిగిపోయే ప్రమాదం ఉంది. దానిని నివారించేందుకే డేటా కేంద్రాలు కూలింగ్ టవర్లను ఉపయోగిస్తాయి. ఈ వ్యవస్థలు ఆవిరైపోయే చల్లదనం ద్వారా పనిచేస్తాయి. వేడిగా ఉన్న ఉపరితలాలపై నీటిని వెదజల్లడం ద్వారా వాతావరణాన్ని చల్లబరుస్తారు. ఈ నీటిలో 80 శాతం ఆవిరి రూపంలో వాతావరణంలో కలిసి పోతుంది. ఆవిరిని రీసైక్లింగ్ చేయలేము కాబట్టి అది స్థానిక నీటి చక్రం నుంచి అదృశ్యమైపోతుంది. అంటే దీనర్థం ఏమిటి? ప్రతి రోజూ మిలియన్ గ్యాలర్ల నీరు ఆవిరైపోతుంది కానీ అందులో ఒక్క చుక్క కూడా తిరిగి ఉపయోగపడదు.

రీసైక్లింగ్ నీరు వాడితే...

టెక్ కంపెనీలు రీసైక్లింగ్ నీరును లేదా కాలుష్య కారక వ్యర్థ జలాలను ఉ పయోగించుకోవచ్చు కదా అనే ప్రశ్న సహజం. కానీ నీటిలో సహజంగానే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. శీతలీకరణ ప్రక్రియ ద్వారా నీరు ఆవిరై పోతుంది. అంటే ఈ ఖనిజాలు మరింతగా కేంద్రీకృతమవుతాయన్న మాట. చివరికి అవి లైమ్‌స్కేల్ (గట్టి సున్నపు నిక్షేపం. ఇది తరచుగా వేడి నీటి కోసం ఉపయోగించే బాయిలర్లు, పైపుల లోపల పేరుకుపోతుంది) అనే గట్టి పెంకును ఏర్పరుస్తాయి. ఇది చాలా హానికరమైనది.

మందపాటి దుప్పటి మాదిరిగా పనిచేస్తూ వేడిని బంధిస్తుంది. పంపులలో ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. రీసైకిల్ చేసిన నీటిలోని ఖనిజాలు ఏఐ డేటా సెంటర్లలోని ఉష్ణ వినిమయాలను నష్టపరుస్తుంది. రీసైకిల్ చేసిన నీటిలో సహజంగానే ఖనిజాలు అధికంగా ఉంటాయి. కాబట్టి అది మొదటి నుంచే తన ప్రభావాన్ని చూపుతుంది. ఆ నీటిని సురక్షితంగా ఉపయోగించాలంటే కంపెనీలు పెద్ద ఎత్తున ఆన్-సైట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను నిర్మించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమెరికాలో ఒక శాతం కంటే తక్కువ నీరే రీసైక్లింగ్ అవుతోంది. రీసైక్లింగ్ అయిన నీటిని పారిశ్రామిక ప్రాంతాలకు అందించే మౌలిక సదుపాయాలు కూడా అనేక నగరాలలో లేవు. కాబట్టి రీసైక్లింగ్ నీటితో పోలిస్తే డేటా సెంటర్లకు మంచి నీరే చౌకగా లభిస్తోంది.

చల్లదనం ఉంటేనే పనిచేస్తాయి

డిజిటల్ ప్రపంచం ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎందుకు సజావుగా నడుస్తోందో ఎప్పుడైనా ఆలోచించారా? భారీ గిడ్డంగులలో నిరంతరం పని చేసుకుంటూపోతున్న సర్వర్లే దీనికి కారణం. అయితే అలా పనిచేస్తూ పోవాలంటే చల్లదనం అవసరం. గూగుల్ కంపెనీకి చెందిన డేటా సెంటర్లు ఒక సంవత్సర కాలంలో 6.1 బిలియన్ గ్యాలన్ల తాజా నీటిని వినియోగించుకున్నాయని ఆ సంస్థకు చెందిన పర్యావరణ నివేదిక (2024) తెలిపింది. నీటి వినియోగం యదార్థమేనని ఆ టెక్ దిగ్గజ సంస్థ అంగీకరించింది. 2014తో పోల్చినప్పుడు గూగుల్ డేటా సెంటర్లు 2023లో వాడుకున్న నీటి వినియోగం 17 శాతం పెరిగింది. అదే సమయంలో విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని ఆ నివేదిక తెలియజేసింది.

సముద్రంలో నీటి చుక్క కాదు

ఈ నీటి వినియోగాన్ని కేవలం సముద్రంలో ఓ నీటి చుక్కగా చూడకూడదు. అమెరికా నైరుతి ప్రాంతంలో ఉన్న 41 గోల్ఫ్ కోర్సులకు నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు ఏటా ఎంత నీరు అవసరం అవుతుందో ఆ పరిమాణంలో నీటిని గూగుల్ డేటా సెంటర్లు వాడుకుంటున్నాయి. కృత్రిమ మేధ దిశగా సాంకేతిక పరిజ్ఞానం పరివర్తన చెందుతున్న తరుణంలో సర్వర్ల నీటి 'దాహాన్ని' తీర్చడం నానాటికీ కష్టమవుతోంది.

పర్యావరణంపై ప్రభావం

కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం కోసం డేటా సెంటర్లు మంచి నీటిని అధిక పరిమాణంలో వినియోగించడం పర్యావరణవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. మోర్గాన్ స్టాన్లే నివేదిక ప్రకారం ఏఐ డేటా సెంటర్ల నీటి వినియోగం 2028 నాటికి 11 రెట్లు పెరుగుతుంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లోనే డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఏఐ సర్వర్లను చల్లగా ఉంచడం కోసం మంచి నీటికి పెరుగుతున్న డిమాండ్ కరువు పీడిత ప్రాంతాలలో నీటి సరఫరాకు ముప్పును కలిగిస్తోంది. కృత్రిమ మేధ మన జీవితాలతో పెనవేసుకుపోతున్న కొద్దీ మనకు అత్యంత విలువైన సహజ వనరులపై ఒత్తిడి మరింత తీవ్రమవుతోంది.

# ఖాకీ బుక్కు కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా?



మెదక్ .అమృత్ తెలంగాణ:'ఒక బీజేపీ నాయకుడు పోలీసు గల్లా పట్టి లాక్కరండి, తన్నండి అంటే వారిపై కేసులు పెట్టే దమ్ములేదు.. ఒక కాంగ్రెస్ నాయకుడు డ్యూటీలో ఉన్న పోలీసులను తిడితే అరెస్టు చేయలేరు.. కేసులు పెట్టే దమ్ములేదు.. ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెడతారా.. ఖాకీ బుక్కు కాంగ్రెస్ పార్టీకి చుట్టమైందా' అంటూ డీజీపీ శివధర్ రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని కంది జైలులో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించేందుకు ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మానిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. క్యాతన్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసులు పెడతారు, ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడతారు.. అక్కడ ఎమ్మెల్యే పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఎన్నికల అధికారుల ముందే బీఆర్ఎస్ కార్యకర్తను బెదిరించినా కేసులు ఉండవా అని డీజీపీ ప్రశ్నించారు.

ఆటో తగలబెడితే కేసు పెట్టలేదని, కార్యకర్త కాలుమీద నుంచి కారు ఎక్కించి దాడి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టి ఎందుకు అరెస్టు చేయరని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడతారా.. ఎంతమందిపై కేసులు పెడతారని ప్రశ్నించారు. ఇదేనా రాష్ట్రాన్ని కాపాడేదని, చట్టం సీఎంకు చుట్టంగా మారిందని అన్నారు. చట్టం, ప్రజాస్వామ్యం పట్టపగలు హత్య చేయబడిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పట్టపగలు రాజ్యాంగం ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ దాదాపు 800 కౌన్సిలర్లు, 20 చైర్మెన్లు గెలిచిందని, కానీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని, పోలీసులతో బయపెట్టి కొన్ని చైర్మెన్లను గుంజుకున్నరని ఆరోపించారు. ముస్లీం మహిళపై దాడి చేసిన గన్‌మెన్‌పై చర్యలు తీసుకోరా అంటూ ప్రశ్నించారు. వెంటనే పోలీసుల తీరు మార్చుకోవాలని, లేనిచో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

## మార్చిలో విద్యుత్ సంస్థల కార్యాలయాల్లో విచారణ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మార్చి నెల నాలుగో వారంలో విద్యుత్ సంస్థల కార్యాలయాలను సందర్శించి విచారణ నిర్వహించాలని బీసీ కమిషన్ నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో ఆ కమిషన్ చైర్మెన్ జి. నిరంజన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్ సంస్థల నియామకాల్లో రిజర్వేషన్ల ఉల్లంఘన జరుగుతుందని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం కమిషన్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదుపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయదేవి, డిప్యూటి డైరెక్టర్ యు.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె.మనోహర్ రావు, సెక్షన్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్ హాజరయ్యారు.

# దేశంలో రాజ్యాంగం రద్దుకు కుట్ర




రంగారెడ్డి : అమృత్ తెలంగాణ:దేశంలో రాజ్యాంగాన్ని సమూలంగా రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని, వందేండ్ల చరిత్రగల పార్టీగా దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత తమపైనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దని, కానీ ఇప్పుడున్న పాలకులు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' స్లోగన్‌ను తీసుకొచ్చి దేశానికి ఆత్మలాంటి కాంగ్రెస్ పార్టీని లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. దీన్ని పార్టీ నేతలు తిప్పికొట్టాలని తెలిపారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంఘటన సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభమైంది.

ఆర్గనైజింగ్ సెక్రెటరీ వంశీ చందర్‌రెడ్డి, చైర్మెన్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశం కోసం మూడు తరాల గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసిందన్నారు. బ్రిటీష్ వాళ్లు కూడా గాంధీని కొట్టలేదని, కానీ దేశ భక్తులమని చెప్పుకునే బీజేపీ వారసులు గాంధీని చంపారని అన్నారు. దేశానికి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని తీసుకొచ్చి.. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం ఇచ్చిందని తెలిపారు. దళిత, మైనార్టీ, అణగారిన వర్గాల తరపున మాట్లాడుతోందనే... కాంగ్రెస్‌ను లేకుండా చేయాలని కొన్ని పార్టీలు భావిస్తున్నాయని అన్నారు. శిక్షణను శిక్షగా భావిస్తే శూన్యమని, అవగాహన పెంచుకుంటే.. మేలు జరుగుతుందని సూచించారు.

పార్టీ, ప్రజల కోసం రాహుల్ గాంధీ.. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడాలని చెప్పారు. డీసీసీ పదవి అధికారం కాదని బాధ్యత అని తెలిపారు. తాను టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు పార్టీ పరిస్థితిని, తాను అనుసరించిన వ్యూహాలను వివరించారు. పార్టీలో అందరినీ కలుపుని కష్టపడితేనే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అలా కష్టపడిన వారికే ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మెన్ల పదవులు ఇచ్చామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉందని, ఆంధ్రప్రదేశ్‌లోనే పరిస్థితులు కొంత భిన్నంగా ఉన్నాయని అన్నారు. అయినా వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ బాధ్యతలు చేపట్టి.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరికీ రాజకీయాల్లో ఓ లక్ష్యం ఉంటుందని, దానికి డీసీసీ పదవి తొలిమెట్టు అని అన్నారు. పైరవీల చుట్టూ తిరగొద్దని, అలా చేస్తే గౌరవం ఉండదని తెలిపారు.

కాంగ్రెస్‌కు నూతన దిశానిర్దేశం 'సంఘటన సృజన్' : టీపీసీసీ చీఫ్

'సంఘటన సృజన్' కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తున్నదని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రెండు రాష్ట్రాల డీసీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిది




అమృత్ తెలంగాణ: భారత రాజ్యాంగం.. సమానత్వం, సౌభ్రాతృత్వం పునాదుల మీద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించారనీ, ఆ రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత అందరిది అనీ, న్యాయమూర్తులు మరింత బాధ్యతగా వ్యవహరించి రాజ్యాంగ స్ఫూర్తితో న్యాయం అందేలా చూడాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. శనివారం తెలంగాణ న్యాయమూర్తుల సంఘం, తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్? అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్? అకాడమీలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 'రాజ్యాంగ నైతికత-జిల్లా న్యాయవ్యవస్థ పాత్ర' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులకు పలు సూచనలు చేశారు. కులం, మతం ప్రాతిపదికన వివక్షత రాజ్యాంగ విరుద్ధమనీ, ఓ ఎస్సీ అంగన్‌వాడీ టీచర్ భోజనం వండితే తమ పిల్లలు తినరని కొందరు పేర్కొన్న ఉదంతాన్ని చూశామన్నారు. ఇంకా ఇలాంటి పరిస్థితి ఉ ండటం బాధాకరమన్నారు. న్యాయ వ్యవస్థ ఓ పిరమిడ్ లాంటిదనీ, అందులో కింద ఉండే బేస్ కిందిస్థాయి కోర్టులని తెలిపారు. అవి ఎంత బలంగా ఉంటే న్యాయ వ్యవస్థ అంత బలోపేతంగా పని చేస్తుందని అన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ప్రజా విశ్వాసం, న్యాయం మధ్య అంతరాన్ని తగ్గించడంలో జిల్లా న్యాయవ్యవస్థ పాత్ర ఉంటుందని తెలిపారు. జ్యుడీషియరీ అంటే ట్రయల్ కోర్టులన్నారు. ఇది న్యాయవ్యవస్థకు వెన్నెముక లాంటిదనీ, తక్కువ భావన కూడదని సూచించారు. ముందుగా హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ అకాడమీ అధ్యక్షురాలు జస్టిస్ మౌషుమి భట్టాచార్య స్వాగత ఉపన్యాసం చేశారు. అదనపు జిల్లా న్యాయమూర్తి, న్యాయమూర్తుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.మురళీ మోహన్ గౌరవ అతిథులను వేదికపైకి ఆహ్వానించి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సెషన్స్ జడ్జి, తెలంగాణ న్యాయమూర్తుల సంఘం అధ్యక్షులు జి.రాజగోపాల్, సంఘం జనరల్ సెక్రెటరీ కె.మురళి మోహన్, సభ్యరాలు పూజ, రిజిస్ట్రార్ జనరల్, తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ ఎస్.ఎన్ శ్రీదేవి, సీనియర్ ఫాకల్టీ మెంబర్స్ డాక్టర్ సున్నం శ్రీనివాస రెడ్డి, రాధాకృష్ణ చాహవాన్, జస్టిస్ నవీన్‌రావు, టీజీఎల్ఎస్ఏ సభ్యకార్యదర్శి సీహెచ్ పంచాక్షరీ, న్యాయమూర్తుల సంఘం నేతలు, రాష్ట్రంలోని న్యాయమూర్తులందరూ ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా, వర్చ్‌వల్‌గా పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైనదని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పరీక్షల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో విద్యార్థులకు అవసరమైన శక్తినిచ్చేందుకు ప్రొటీన్ స్నాక్స్ కూడా అందిస్తున్నామని, వీటి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. ఐఎఫ్పీ ప్యానెల్స్, ఖాన్ అకాడమీ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా బోధన సాగుతోందని వివరించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకుండా పర్యవేక్షించాలని కోరారు. ఉదయం 5 గంటలకే విద్యార్థులను నిద్రలేపి చదివించాలని, రాత్రి 9 లేదా 10 గంటల వరకు క్రమబద్ధమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు. పరీక్షల దృష్ట్యా విద్యార్థులను మొబైల్ ఫోన్లు, యూట్యూబ్, టీవీలకు దూరంగా ఉంచాలని, వారి కోసం తల్లిదండ్రులు సైతం వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇంట్లో ఒత్తిడి లేని వాతావరణం కల్పించాలని, పిల్లలను భయపెట్టకుండా ప్రోత్సాహకరంగా మాట్లాడాలని తెలిపారు. చదువుతో పాటు రక్తప్రసరణ మెరుగుపడి మెదడు చురుగ్గా పని చేసేందుకు యోగా, ధ్యానం లేదా చిన్నపాటి వ్యాయామాలు చేయించాలని సూచించారు. తల్లిదండ్రులు తరచుగా పాఠశాల ఉపాధ్యాయులను కలిసి తమ పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకోవాలని, ఏవైనా సబ్జెక్టుల్లో వెనుకబడి ఉంటే ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చూడాలని కోరారు. జిల్లా యంత్రాంగం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, తద్వారా మొదటి సంవత్సరంలో మంచి ర్యాంకుతో సీటు సాధించవచ్చని ఆయన ఆకాంక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఈడి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అధికారులు రఘురమణ, తిరుపతి, సాంకేతిక సిబ్బంది విలాస్, ఇతర అధికారులు, పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్ ఎస్.ఎన్.సి.యు విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా








అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి పుదుచ్చేరిలోని ప్రతిష్టాత్మక జిప్మర్ సంస్థ నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని ఎస్.ఎన్.సి.యు విభాగం ప్రథమ బహుమతి తో పాటు 5 వేల రూపాయల రివార్డు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షిషా హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రాజెక్టులో భాగంగా రిమ్స్ బృందం ప్రదర్శించిన ప్రతిభకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ పర్యవేక్షణలో, హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ టీం సభ్యురాలు డాక్టర్ పద్మవల్లి, సిమ్మి కుమారి, డాక్టర్లు తంగాయి నాథన్, అనంత్ రావు, ఎస్.ఎన్.సి.యు బృందం సమష్టిగా కృషి చేసి శిశు ఆరోగ్య విభాగంలో ఇన్ఫెక్షన్ల రేటును గణనీయంగా తగ్గించడంలో అద్భుతమైన ఫలితాలను సాధించారని కొనియాడారు. ఈ వర్క్‌షాప్‌లో ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ సీంనీ కుమారి సమర్పించిన పోస్టర్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుని మొదటి బహుమతికి ఎంపికైందని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, సామాన్యులకు నాణ్యమైన చికిత్స అందించాలని రిమ్స్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు.

# కలెక్టరేట్ తో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణితో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో 'ప్రజావాణి' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండల కేంద్రాల్లోని సమాచార సహాయక కేంద్రం ద్వారా డిజిటల్ పద్ధతిలో ఫిర్యాదులను నమోదు చేసి రసీదు పొందవచ్చని, సంబంధిత అధికారులను నేరుగా కలిసి సమస్యలను వివరించవచ్చని ఆయన పేర్కొన్నారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై అధికారులు 30 రోజుల్లోగా పరిష్కార నివేదిక సమర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. కార్యాలయాలకు వెళ్లలేని వారు https://prajavani.cgg.gov.in/ వెబ్‌సైట్‌లోని 'ూఎఱశ్రీఖఎఝఎ్ాఅశ్రీశ' లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, భూమి, తాగునీరు వంటి ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని దుర్వినియోగం చేయవద్దు.

ప్రభుత్వ రాయితీ బియ్యం పంపిణీ పారదర్శకంగా జరగాలి.
జిల్లాలోని రేషన్ డీలర్లతో పట్టణంలో సమావేశం ఏర్పాటు.
తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం తీసుకునే అర్హత.
బ్రోకర్లతో కుమ్మక్కై రాయితీ బియ్యానికి దుర్వినియోగం పాల్పడితే చర్యలు తప్పవు.
ప్రజలు రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన.
పదేపదే హద్దులు మీరి ప్రవర్తించిన బ్రోకర్లను బైండోవర్ చేస్తూ సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేస్తామని హెచ్చరిక.
దుర్వినియోగానికి పాల్పడితే రేషన్ డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు
ఇదివరకే బ్రోకర్ దర్యాప్తులో డీలర్ పై కేసు నమోదు - రిమాండ్
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి




సమావేశంలో హాజరైన రేషన్ డీలర్స్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు పట్టణంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం సరఫరా చేయాలని, ఇతరులకు విక్రయించడం లేదా బ్రోకర్లతో కుమ్మక్కై దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాయితీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి మార్కెట్‌లో విక్రయించే బ్రోకర్లపై బైండోవర్ చర్యలు తీసుకుని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఒక బ్రోకర్ వ్యవహారంలో సంబంధిత డీలర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

ప్రజలు ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి అక్రమాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

అదేవిధంగా కొందరు బ్రోకర్లు మహారాష్ట్రకు రాయితీ బియ్యాన్ని తరలిస్తూ పట్టు పడడం జరిగిందని మహారాష్ట్ర లో కొనుగోలు చేసే వ్యక్తిపై సైతం కేసులు నమోదు పడతాయని తెలిపారు.

ముఖ్యంగా ప్రజలు రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్రోకర్లకు విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ బ్రోకర్లు కొనుగోలు చేసిన ప్రజల పేర్లు తెలియజేస్తే వారిపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిటి ఎన్ఫోర్స్మెంట్ మహేష్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్ విమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఎస్సై రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎర్డశీడి గ్రామ శివారులో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మృతుడు ఎర్రోళ్ల లింబాద్రి ఫైల్ ఫోటో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 21 ఎర్దండి గ్రామ శివారులోని బాశెట్టి గణేష్ యొక్క వ్యవసాయ భూమిలో మృతుడు ఎర్రోళ్ల లింబాద్రి ం/శీ గంగారం, 51 సం. లు, కులం: గూండ్ల,తీ/శీ మొగిలిపేట గ్రామం,మల్లాపూర్ మండలం కి చెందిన అతనికి తల పగిలి తీవ్ర రక్తస్రావం అయ్యి బోర్లబొక్కలో పడి ఉండి చనిపోయి ఉన్నాడు అని, కొద్ది దూరంలో రోడ్డు ప్రక్కనే అతని బైక్ పడిపోయి ఉన్నదని. అయితే నిన్నటి రోజున అనగా తేదీ 21.02.2026 రోజున రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మృతుడు లింబాద్రి వారి కుటుంబ కలహాలతో గత కొన్ని సంవత్సరాలుగా ధూరంగా వుంటు ఆమె తల్లిగారింట్లో తన పిల్లలతో పాటు జీవిస్తున్న తన బార్య వద్దకి తన బైక్ మీద ఏర్దండి గ్రామానికి వచ్చి వాళ్ళ భార్య ఎర్రోళ్ల లక్ష్మి మరియు అతని పిల్లలతో తో గొడవ పడినాడు ఇట్టి గొడవ కారణంగా లింబాద్రి నీ అతని భార్య , పిల్లలు చంపి ఉండొచ్చని అనుమానం ఉన్నదని, . ఎర్దండి గ్రామపంచాయతీ సెక్రెటరీ పూదరి మనోజ్ ం/శీ చిన్న మల్లేశం అనున్నతను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ మరియు మెట్పల్లి సిఐ వి అనిల్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# భూ భారతి భూముల రిసర్వే..

## రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ శ్రీకాంత్......



భూ భారతి భూముల రి సర్వే అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తాసిల్దార్ శ్రీకాంత్



భూ భారతి భూముల రిసర్వే అవగాహన సదస్సులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త మోతీలాల్ పటేల్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 21 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోనీ చాక్ పల్లి గ్రామంలో శనివారం భూభారతి-భూములరీసర్వే అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ మాదిరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అవగాహన సదస్సులో మండల తహసీల్దార్, శ్రీకాంత్ మాట్లడుతూ భూముల రిసర్వే భూ సమస్యలు ఉన్న రైతులు తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎదురుకుంటున్న దీర్ఘ కాలిక సమస్యల పై రైతులు మరియు సామాజిక కార్యకర్త జాదవ్ మోతిలాల్ పటేల్ సయ్యద్ కలిమ్ మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావిస్తూ భూమీ యొక్కదీర్ఘకాలిక సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలనీ విన్నవించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ పటేల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, నవత జ్యోతి, సర్వేయర్, రైతులు గ్రామస్తులు పాల్గోన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఇబ్రహీంపట్నం గ్రామ నివాసి ఉరి పెట్టుకొని ఆత్మహత్య



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 21 ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన లక్కం రాజశేఖర్ ం/శీ గంగారం,45 సం.లు, కులం: ఎస్సీ మాల అనునతడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున జీవితంపై విరక్తి చెంది గత మూడు రోజుల క్రితం అతని భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా నిన్నటి రోజున రాత్రి ఇంట్లో పడుకున్న తర్వాత ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లోని ఫ్యాన్ కి లుంగీ సహాయంతో ఉరుపెట్టుకొని మరణించినాడని ఈరోజు 21.02.2026 రోజున ఉదయం ఎంతసేపైనా మృతుడు ఇంట్లో నుండి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన మృతుడి అన్న ఆయన లక్కం శ్రీనివాస్ ం/శీ గంగారం,52 సంలు అనునతడు ఇంటికి వెళ్లి చూడగా మరణించి ఉన్నట్లుగా గమనించినానని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్

# గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు: ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్.




ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి ఎంవినోద్ కుమార్ మాట్లాడుతూన దృశ్యం





హాజరైన సంబంధిత అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రతినిధి గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని, గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. లైసెన్సులు కలిగిన ఏజెన్సీల ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున 'టామ్ కామ్' ద్వారా కార్మికులకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, దీనిపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిల్లాలో వినూత్నంగా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గల్ఫ్ కార్మికుల సహాయార్థం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి రప్పించగలిగినట్టు వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, సంబంధించిన వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తూ కృషి చేస్తున్నాయని తెలిపారు. ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని, అధికారులని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇటీవల ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులైన బండారి అనూష సతీష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై చైర్మన్ దంపతులని సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు అభినందనలు తెలిపి వారిని సన్మానించడం జరిగింది. నూతన చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి కృషిచేస్తూ స్మార్ట్ సిటీ కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపురి చంద్రశేఖర్, రేండ్ల రాజన్న, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, అలీం, సమ్ము, రహీం తదితరులు పాల్గొన్నారు.

# వయస్సును చూడకుండా ఆడ పిల్లల పెళ్ళిళ్లు చేస్తున్నారు..

### బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
### షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ...బాల్య వివాహ విముక్తి ప్రచార రథం...
### డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తల్లిదండ్రులు ఆడ పిల్లల పెళ్ళిళ్లు చేయడానికి వారి వయస్సును కూడా చూడకుండా బాల్య వివాహాలు చేస్తున్నారని జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీఓ) రాజేంద్ర ప్రసాద్ అన్నారు. షుర్' (రాఖ=జు) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాల్య వివాహ విముక్తి ప్రచార రథం ప్రచారంలో భాగంగా శనివారం జిల్లా బాలల సంరక్షణ కార్యాలయనికి చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ....చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు. ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని, ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'షుర్' ఎన్జీవో చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా భాగంగానే షుర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. బాల్యవివాహాలు చేయడం నేరమని, దీనికి గాను కేసులు నమోదవుతాయన్నారు. ఈ విషయం గురించి తెలుసుకుంటు ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే 1098కు ఫోన్ చేయాలన్నారు.. అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకై సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్ఎస్ ఆర్. వినోద్ కుమార్,, పిఓఐసి స్వామి, షుర్ ఎన్డీఓ జిల్లా కోఆర్డినేటర్ కె .వినోద్, సూపర్వైజర్ సంపత్ కిరణ్, సౌజన్య , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది అనిల్ లు ఉన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పీఠం పైన కూర్చున్న బండారి అనుష సతీష్

### మున్సిపల్ చైర్ పర్సన్ గా బండారి అనూష బాధ్యతలు
### అభినందించిన అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి , కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు
### పట్టణ ప్రగతికి కృషి చేస్తానన్న నూతన చైర్ పర్సన్




చైర్మన్ పీఠంపై కూర్చున్న మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్



హాజరైన కాంగ్రెస్ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ మున్సిపల్ సర్వతోముఖాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. శనివారం ఆమె పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. శాస్త్రోక్త పూజల అనంతరం తన సీట్లో ఆసీనులయ్యారు. సర్వమత ప్రార్ధనలతో ఆశీర్వచనాలు అందించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు , కౌన్సిలర్లు ఆమెకు అభినందనలు తెలియచేసారు. తనకు పదవి దక్కేలా కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డితో పాటు ప్రతీ ఒక్కరికి అనూష కృతజ్ఞతలు తెలిపారు. 49 వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మున్సిపల్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. నూతన మున్సిపల్ చైర్ పర్సన్ కు అన్ని విషయాలలో తగిన తోడ్పాటునందిస్తూ ఆదిలాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దుతామని అభివృద్ధి చేస్తామని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో

మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్ , కౌన్సిలర్లు, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గంద్రత్ సుజాత, పట్టణ కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### అన్ని మతాలను ఏకం చేసిన శివనాథుడు సాయిబాబా
### పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం
### ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నివాళులు




సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో గల శ్రీ సాయిబాబా ఆలయ 30వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడాతూ.. ఆధ్యాత్మికంలో ముందుండే కుచులపూర్ గ్రామంలో అన్ని కులాల వారు కలిసిమెలిసి జీవించే గ్రామమని అన్నారు. గ్రామ పెద్దలు చైత్యంతో గ్రామాన్ని ముందుకున్నాడుపుతున్నారని గ్రామ అభివృద్ధికి తప్పకుండా సహకరిస్తామని అన్నారు. అన్ని మతాలకు ఏకం చేసిన శివనాథుడు సాయిబాబా అని అన్నారు. గ్రామం ఏకతాటిపై నిర్ణయంతో షెడ్డు కచ్చితంగా నిర్మించిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బరంపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

### పూర్ణకుంభంతో జిల్లా ఎస్పీ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు.
### స్వామివారికి దర్శించి, పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ






తలమడుగు మండలం బరంపూర్ గ్రామం లో ఉన్న సుప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరగనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన జిల్లా ఎస్పీ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్వామివారి కరుణ కృపా కటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి మాజీ డిసిసి బి అధ్యక్షులు ముడుపు దామోదర్ రెడ్డి లోక భూమ రెడ్డి కేతేశ్వర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి: కలెక్టర్

భువనగిరి :అమృత్ తెలంగాణ: విద్యార్థి దశలో పదవ తరగతి అనేది మొదటి మెట్టు కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని బీచ్మహల్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మొత్తం ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకొని అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంతమంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాల కి వస్తున్నారా.. లేదా ఎవరైనా గైర్హాజరు అవుతున్నారా అని ఆరా తీశారు. తదనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులను ఫిజిక్స్, గణితం సబ్జెక్టుల్లో లో ప్రశ్నలు వేశారు. రోజు ఉదయాన్నే 5 గంటలకు లేచి రెగ్యులర్ గా ఫార్ములాస్ ఒకటి రెండు సార్లు బట్టి పట్టినట్లయితే పాస్ మార్కులతో ఉత్తీర్ణత అయినట్టే అని తెలిపారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలన్నారు. సెలవులో వాగుల్లో , చెరువుల్లో ఈత కు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోకుండా , పరీక్షల మధ్యలో రెండు రోజులు కూడా పాఠశాలకు వచ్చి ప్రిపేర్ అవ్వాలని సూచించారు.

## సోషల్ మీడియాలో చూసి వెంటనే స్పందించి రూ.2,50,000/- LOC మంజూరు చేయించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## ప్రజల కష్టాల్లో అండగా నిలబడటం నా బాధ్యత - ఆడే గజేందర్



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2099/CMRF-LOC/2026, Dated:21-02-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI KRISHNA RAO JUPALLY , Hon'ble MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY, dt.:17-02-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Buka Sumith, S/O B. Prakash, R/o. 6-83, Bazar Hathnoor (V) & (M), Adilabad District., ADILABAD to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,50,000/-**(**Rupees Two Lakh Fifty Thousand Only**) to undergo ANY OTHER AILMENT WHICH REQUIRES ADMISSION AND IMMEDIATE ATTENTION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI KRISHNA RAO JUPALLY ,
Hon'ble MINISTER FOR PROHIBITION & EXCISE, TOURISM & CULTURE AND ARCHAEOLOGY

Copy to:
Buka Sumith,
S/O B. Prakash,
R/o. 6-83, Bazar Hathnoor (V) & (M), Adilabad District., ADILABAD

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన బుక సుమిత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఇటీవల పత్రికల్లో వెలువడగా, అదే సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా గమనించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ వెంటనే స్పందించారు. బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. తనవంతుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు, అత్యవసర వైద్యం కోసం రూ. 2,50,000/- లెటర్ ఆఫ్ క్రెడిట్ (గాజ) మంజూరు చేయించి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికు వెళ్లి బాధితుడికి అందించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు. ఆడే గజేందర్ స్పందనపై స్థానికులు అభినందనలు తెలిపారు

## పేదల ఆరోగ్యమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మిడ్జిల్ : పేద ప్రజల ఆరోగ్యమే, ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు అండగా ఉంటారని సర్పంచ్ శంకర్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోనీ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య స్వగ్రాంలో మండల కేంద్రానికి చెందిన శివలీల అనారోగ్యానికి గురి కావడంతో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి రూ.27 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, వెంకటయ్యతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. పేద ప్రజలు కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న ప్రభుత్వము డబ్బులు ఇస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వము సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ప్రజలు కూడా ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, వార్డు మెంబర్లు రమేష్, వెంకటయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పసుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది



మిడ్జిల్ : అమృత్ తెలంగాణ:ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి పాత్ర పోషిస్తారని చైతన్య భారతి హై స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చైతన్య భారతి హైస్కూల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుని, విద్యార్థులు ఉపాధ్యాయులే తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులని క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో స్థిరపడతారని విద్యార్థులకు సూచించారు.

విద్య ఉంటేనే పేదరికం కూడా నిర్మూలించవచ్చని విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. చదువు పేదరికానికి అడ్డు రాదని విద్యార్థులలోని నైపుణ్యతను గుర్తించి ఉపాధ్యాయులు విద్యను చెప్పుతున్నారని తెలిపారు. విద్యతోపాటు క్రీడా పోటీలలో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈరోజు పాఠశాలలో ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన విధంగానే భవిష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా కష్టంతో అనుకోకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు.

జిల్లా కలెక్టర్ గా కళ్యాణ్ , జిల్లా విద్యాధికారిగా సిద్ధు, ఎంఈఓ గా ప్రణయ్ కుమార్, కరస్పాండెంట్ గా శివ ప్రసాద్, ప్రిన్సిపాల్ గా హర్షవర్ధన్ రెడ్డి, ఇన్చార్జిగా సంజయ్ , 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి హై స్కూల్ ఇన్చార్జి ధనుంజయ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మిథ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవాబు పేట : అమృత్ తెలంగాణ:ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శుక్రవారం మండల పరిధిలోని కారూరు, కొండాపూర్ గ్రామాలలో నూతనంగా మంజూరై నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.

## ఏంటి జాన్వి ఫన్ కోసమే అలా చేస్తుందా..?



బాలీవుడ్ స్టార్ తనయ జాన్వి కపూర్ సినిమాతో ఈక్వల్ గా సోషల్ మీడియాలో తన పాపులారిటీ చూపిస్తుంది. సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే సోషల్ మీడియా క్రేజ్ తోనే ఆమె అదరగొట్టేస్తుంది. అయితే జాన్వి మాత్రం రివర్స్ లో తను సోషల్ మీడియాని అసలు పట్టించుకోనని అంటుంది. జాన్వి కపూర్ ఇన్ స్టాగ్రాం లో 20 మిల్లియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. వారిని అలరించేందుకే రకరకాల ఫోటో షూట్స్ చేస్తుందేమో అనుకుంటే అసలు తను సోషల్ మీడియాని పట్టించుకోను.. తను కేవలం ఫన్ కోసమే ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తానని అంటుంది. గ్లామర్ ట్రీట్ తో ఫాలోవర్స్ ని వెర్రి వాళ్లని చేస్తున్న జాన్వి ఈ ఫోటోలు కేవలం ఫన్ కోసమే అంటూ చెప్పి షాక్ ఇచ్చింది. తను ఎంత సరదాగా ఫోటోలు షేర్ చేసినా ఫాలోవర్స్ మాత్రం వాటిని చాలా సీరియస్ గా ఫాలో అవుతున్నారు. జాన్వి ప్రతి ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ వస్తున్నాయి. గ్లామర్ ఎటాక్ లో జాన్వి తన ప్రత్యేకతని చూపిస్తుంది. స్టార్ కూతురు అయ్యుండి ఇలా రెచ్చిపోతే నెటిజెన్లు దారుణంగా కామెంట్స్ చేస్తారని తెలిసినా తను అనుకున్నది చేయడంలో వెనక్కి తగ్గట్లేదు జాన్వి కపూర్. అయితే ఈ ఫోటోలు అంతా కూడా తను కావాలని కాకుండా చాలా సరదాగానే షేర్ చేస్తున్నా అని చెప్పుకొచ్చింది. రీసెంట్ గా మిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వి ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా ఆమె నటనకు మంచి మార్కులు కొట్టేసింది. ఇక సౌత్ సినిమాల మీద జాన్వి ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంది. ఛాన్స్ వస్తే తెలుగు సినిమాలో చేయాలని అనుకుంటుంది అమ్మడు. ఇక్కడ ఎన్.టి.ఆర్ తో జత కట్టాలని జాన్వి ఇంట్రెస్ట్ చూపిస్తుంది. సినిమాల్లో కన్నా జాన్వి తన ఫోటో షూట్స్ లోనే తన అందాలకు పని చెబుతుంది. గ్లామర్ షో విషయంలో తనకంటూ ఒక పర్ఫెక్ట్ స్కెచ్ ఉన్నట్టుగా జాన్వి మాటలని బట్టి అర్ధమవుతుంది. రోజు రోజుకి తన స్కిన్ తోనే ఫాలోవర్స్ ని తన బుట్టలో పడేసుకుంటున్న అమ్మడు సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా తన క్రేజ్ కొనసాగిస్తుంది.

## టాలీవుడ్‌పై చాలా ఆశలు పెట్టుకుంది..!



ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. మెగాస్టార్ చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' సినిమాలో బాస్ పార్టీ, బాలకృష్ణతో 'డాకు మహారాజ్' సినిమాలో దబిడి దిబిడి సాంగ్ చేయడం ద్వారా టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ ఐటెం సాంగ్ హీరోయిన్‌గా ఊర్వశి రౌతేలా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్ అనగానే ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఊర్వశి రౌతేలా మాస్ ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు తెలుగులో ఈమె చేసిన దాదాపు అన్ని సాంగ్స్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. పైగా హీరోయిన్స్ రేంజ్‌లో ఈమె పారితోషికంను అందుకోవడం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. పారితోషికం భారీగా దక్కుతున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ఈమె చాలా ఆసక్తిగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో తాను బిజీ స్టార్ అన్నట్లుగా జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గొప్ప తాను తెగ చెప్పుకుంది. చాలా మంది దర్శకులు నన్ను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి సినిమాల్లో నన్ను నటింపజేసేందుకు పోటీ పడుతున్నారంటూ కాస్త అతిగా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన ఈ వ్యాఖ్యల గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 60 డేస్ ప్లాన్! డాకు మహారాజ్ తర్వాత ఊర్వశి కొత్త సినిమాలతో వచ్చిందే లేదు. బ్లాక్ రోజ్ అనే సినిమాలో నటిస్తుంది. కానీ అది ఎప్పటికీ వస్తుంది అనే విషయమై క్లారిటీ లేదు. అయినా కూడా ఈ అమ్మడు టాలీవుడ్‌లో తనకు వచ్చే అవకాశాల గురించి, ముందు ముందు చేయబోతున్న సినిమాల గురించి చాలానే ఆశలు పెట్టుకుని ఉంది. హిందీలో ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ టాలీవుడ్ పైనే ఈమెకి మోజు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు హీరోయిన్‌గానూ ఆఫర్లు వస్తాయేమో అనే నమ్మకంతో కనిపిస్తుంది. ముందు ముందు ఈ అమ్మడి జోరు ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. 2013లో సింగ్ సాబ్ ది గ్రేట్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలంలోనే అత్యధిక సినిమాల్లో నటించి మెప్పించింది. పలు సినిమాల్లో గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక సాంగ్స్ చేయడం ద్వారా కూడా మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. తమిళ్‌లో ఈమె ది లెజెండ్ అనే సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చినా కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి ఊర్వశి రౌతేలా హిందీ, తమిళ్, తెలుగు, బెంగాలీ భాషల్లోనూ నటించడం ద్వారా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం ఈమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో తెలుగు సినిమాలను ఎక్కువ చేయాలని ఆశ పడుతోంది.

## మమితా బైజు డిమాండ్ బాగుంది..!



ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది క్యూట్ బ్యూటీ మమితా బైజు. దాదాపు ఏడెనిమిది ఏళ్లుగా మళయాళంలో నటిస్తూ వచ్చిన మమితా బైజు అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తో కెరీర్ కొనసాగిస్తుండగా ప్రేమలు సినిమా ఎప్పుడైతే రిలీజైందో అప్పటి నుంచి అక్కడ మిగతా భాషల్లో కూడా అమ్మడి పాపులారిటీ పెరిగింది. తన క్యూట్ లుక్స్ తో యూత్ ఆడియన్స్ కి ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది మమితా బైజు. ప్రేమలుతో తెలుగు యువత మనసులు కూడా గెలుచుకుంది ఈ చిన్నది. ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. కానీ అప్పటికే ఆమె తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు ఓకే చేయడం వల్ల ఇక్కడ సినిమాలు కుదరలేదు. ఐతే మమితాకు కూడా పర్సనల్ గా తెలుగు సినిమాల్లో నటించాలన్న ఆలోచన ఉందని తెలుస్తుంది.




## చూపు తిప్పుకోనివ్వని అందం.. 90ఎంఎల్ ఇచ్చినంత కిక్



తెలుగు లో 90ఎంఎల్ సినిమా తో పాటు ఛలో ప్రేమిద్దాం సినిమాలను చేసిన ముద్దుగుమ్మ నేహా సోలంకి. ఈ అమ్మడు మెల్ల మెల్లగా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అవుతోంది. అందమైన ఈ అమ్మడి యొక్క అందాల గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే అన్నట్లుగా ఈ ఫోటో చూస్తుంటే అనిపిస్తుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ లో ఉంది. తాజాగా ఈ ఫోటోను షేర్ చేసి తనకంటే గొప్ప అందగత్తె ఉందా అన్నట్లుగా నేహా సోలంకి ఛాలెంజ్ విసిరినట్లు గా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ముద్దుగుమ్మ యొక్క అందం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లీ వేజ్ షో తో పాటు నడుము అందం ను సైడ్ యాంగిల్ లో చూపిస్తూ మతులు పోగొడుతున్న ముద్దుగుమ్మ అందాల విందు కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క సినిమాల విషయానికి వస్తే గూడుపుఠాణి సినిమాలో నటిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com